ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.11.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్ , సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని , పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
2. ఉపాధి హామీ పథకం అమలులో తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. వీబీజీ రామ్‌జీ పథకం కింద నిన్న రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా కూలీలకు ఒకే రోజు పని కల్పించారు.
3. సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది.
4. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఈరోజు మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది.

భట్టి

తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన ఫిక్కీ @100 వేడుకలు, తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో డీప్‌టెక్ , సాంకేతిక ఆవిష్కరణలు కీలక పాత్ర పోషించాలని , పరిశోధనలు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మారాలని అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, బయోటెక్, ఏరోస్పేస్ రంగాల సమన్వయంతో హైదరాబాద్‌లో

అపార అవకాశాలున్నాయన్నారు. యువ స్టార్టప్‌లకు ఉమ్మడి పరీక్షా కేంద్రాలు , సులభతర ధ్రువీకరణ విధానాలు అందుబాటులోకి రావాలని సూచించారు. అంతకుముందు ఫిక్కీ చైర్మన్ వివిఆర్ రాజు, FTCCI అధ్యక్షులు కేకే మహేశ్వరి , ఫిక్కీ మాజీ అధ్యక్షులు డాక్టర్ సంగీతారెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

PTC, HYD

ఉపాధి హామీ

ఉపాధి హామీ పథకం అమలులో తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. వీబీజీ రామ్‌జీ పథకం కింద నిన్న రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా కూలీలకు ఒకే రోజు పని కల్పించారు. ఈ స్థాయిలో ఒకే రోజున ఉపాధి కల్పించడం ఇదే తొలిసారి. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని పనిదినాలు కల్పించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. కూలీలకు ఉపాధి కల్పించడం , నీటి వనరులను సంరక్షించడం , గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే శాశ్వత ఆస్తులను సృష్టించడం అనే మూడు లక్ష్యాలతో పనులు కొనసాగాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే పనులకు , నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, కూలీలకు నిరంతరం పని దొరికేలా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

డెస్క్

కండక్టర్ మరణం

మణుగూరు డిపో మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులతో జరిగిన వివాదంలో బస్సు టైర్ల కింద పడి తీవ్రంగా గాయపడిన ప్రవళిక , హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించగా , చికిత్స పొందుతూ మరణించారు.

డెస్క్

అండ

ఆర్టీసీ కండక్టర్ ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం , ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద ప్రవళిక పార్థివదేహానికి ఆయన, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రవళిక తల్లికి ఉద్యోగం , ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ప్రభుత్వం , ఆర్టీసీ నుంచి పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు, బ్యాంకు ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా అందుతుందని చెప్పారు. నిందితుడిపై హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

డెస్క్

సింగరేణి

సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఉద్యోగంలోకి తిరిగి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య తొలగించబడినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

డెస్క్

ఇన్వెస్ట్

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ప్రచార కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే ఈ సమ్మిట్ ఏర్పాట్లు, ప్రచార పురోగతిపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

డెస్క్

క్యాంపెయిస్

కేంద్ర ప్రభుత్వ పింఛనుదారుల కోసం దేశవ్యాప్త డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0 ఈనెల 30వ తేదీ వరకు జరగనుంది. సుమారు 2 వేల నగరాలు, జిల్లాల్లో నిర్వహించే ఈ ప్రచారం ద్వారా పింఛనుదారులందరూ సర్టిఫికెట్ సమర్పించేలా చూడటమే లక్ష్యం. కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ నవంబర్ 6న ఢిల్లీలో ప్రచారాన్ని ప్రారంభిస్తారు. రైల్వేలో సుమారు 15 లక్షల మంది పింఛనుదారులుండగా , గత ఏడాది 6.34 లక్షల మంది మాత్రమే పాల్గొన్నారు. ఈసారి క్యాంపులు, హెల్ప్ డెస్కులు, ఇంటి వద్ద సేవలు, బ్యాంకుల సహకారంతో భాగస్వామ్యం పెంచాలని రైల్వే బోర్డు ఆదేశించింది.

డెస్క్

మరసు వర్షాలు

మురసు ప్రభావంతో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మంత్రి మాట్లాడి జిల్లాలో పరిస్థితులపై ఆరా తీశారు.

పిటిసి, ఖమ్మం

మురసు వర్షాలు

మురసు తుఫాను ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అత్యధికంగా ములకలపల్లిలో 197 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు పాల్వంచ కిన్నెరసాని ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. మురసు తుపాను ప్రభావంతో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి కూడా అంతరాయం ఏర్పడింది.

పిటిసి, భద్రాద్రి

వాతావరణం

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. మహబూబాబాద్ జిల్లాలో

అతి భారీ నుంచి భారీ వర్షాలు , ములుగు, నల్గొండ, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

పీఎన్

జూపల్లి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రకృతి వైపరీత్యాలపై కూడా రాజకీయం చేయడం సమంజసం కాదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డితో కలిసి నిన్న సాయంత్రం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ... గత తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీ పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై సవతి తల్లి ప్రేమ చూపారని విమర్శించింది.

పిటిసి, వనపర్తి

ఆది శ్రీనివాస్

కళాకారుల సంక్షేమానికి , రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ , ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిన్న రాత్రి జరిగిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ సభకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన కవులు , కళాకారులు ఉద్యమకారులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...

బైట్ ... ఆది శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

విక్రయాలు

ప్రభుత్వం నిర్దేశిత ధరలకు మాత్రమే బియ్యాన్ని విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి హెచ్చరించారు. పలు దుకాణాలలో జిల్లా అదనపు కలెక్టర్తో పాటు , పౌర సరఫరాల శాఖ అధికారులు , తూనికలు కొలతలు శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు.

పిటిసి, వరంగల్

ఐఐటీ

హైదరాబాద్ ఐఐటీ ఉన్నత విద్యాసంస్థల ర్యాంకింగ్ లో 251వ ర్యాంకుకు చేరింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాల ర్యాంకింగ్ వెలువరించి బ్రిటిష్ సంస్థ క్వా క్వరెల్లి క్యూ ఎస్ ర్యాంకింగ్ వెలువరించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ ఐఐటి డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ ... అధ్యాపకులు విద్యార్థుల నిరంతర పరిశోధనలకు మెరుగైన ర్యాంకింగ్ కు తమ అభ్యున్నతిని సూచిస్తుందన్నారు.

పిటిసి, సంగారెడ్డి

ఖేలో ఇండియా

దేశ వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు హనుమకొండలో విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.

పిటిసి, హన్మకొండ

బియ్యం

అధిక ధరలకు బియ్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని , రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి తనూజ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం ధరలు నిర్ణయించిందన్నారు.

పిటిసి, సిరిసిల్ల

రీ సర్వే

భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.

పిటిసి, సిరిసిల్ల